## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.09.01.2019.**

# మోటారు సైకిల్ దొంగతనానికి పాల్పడిన పాత నేరస్థుని అరెస్ట్

***నిందితుని వద్ద నుండి రూ.1 లక్ష విలువ గలిగిన రెండు మోటారు సైకిళ్ళు స్వాధీనం***

పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని సనత్ నగర్‌కు చెందిన షేక్ బాజీ(23) ఆటోనగ్‌లో లారీలకు పైయింటింగ్ పనులు చేస్తూ చెడు స్నేహాలకు అలవాటు పడి రాత్రి సమయంలో తిరుగుతు చెడు వ్యసనాలకులోనై చిన్న చిన్న నేరాలకు పాల్పడటం వలన గతంలో విజయవాడ సిసిఎస్ పోలీసు వారు అరెస్ట్ చేసి జైలుకు పంపగా జైలు నుండి బయటకు వచ్చి మరలా తన నేర ప్రవృత్తిని మానక మరలా నేరాలు చేయడం ప్రారంభించాడు. ఈ క్రమంలో నిందితుడు ప్రస్తుతం తన అమ్మమ్మ ఉండె గుడివాడలో ఉంటూ విజయవాడ అప్పుడప్పుడు వస్తూ ఎవరికీ అనుమానం రాకుండా విజయవాడ పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని న్యూ.ఆర్.టి.సి కాలనీలోని ఒక ఇంటి ముందు పార్క్ చేసిన హీరో హోండా ఫ్యాషన్ ప్రో బైకును మరియు పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో కానూరు, తులసీనగర్‌లోని అపార్ట్‌మెంట్ వద్ద పార్క్ చేసిన ఫల్సర్ బైకును మారుతాళాంను ఉపయోగించి దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో పై నిందితుడు విజయవాడ నగరంలో పటమట మరియు పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలలో రెండు బైకులు దొంగతనాలకు పాల్పడటం జరిగింది.

పై జరిగిన బైకు నేరాలకు భాదితులు పెనమలూరు, పటమట పోలీస్‌స్టేషన్‌లలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో నిందితుడు ది.09.01.2019న ఉదయం సమయంలో సనత్‌నగర్ అనుమానంగా తిరుగుతుండగా పెనమలూరు పోలీసులకు అందిన సమాచారం మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు రూ.1 లక్ష విలువైన రెండు బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--